RNI No. APTEL/2006/18110

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

# ప్రజాగళం

Prajagalam Telugu Daily తెలుగు దిన పత్రిక

నిజామాబాద్ సంపుటి : 20 సంచిక : 119 బుధవారం 29 జులై 2026 ఎడిటర్ కొక్కు రవికుమార్ పేజీలు : 4 రూ॥1/-



దివ్యాంగుడి చిరకాల కోరికను మల్కాజ్‌గిరి పోలీసులు నెరవేర్చి మానవత్వాన్ని చాటుకున్నారు. పోలీస్ అధికారి కావాలన్న రాహుల్ అనే యువకుడి కలను నిజం చేస్తూ, మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ బి.సుమతి అతనికి మరపురాని అనుభూతిని అందించారు. సీపీ కార్యాలయంలోకి తీసుకెళ్లి, కమిషనర్ కుర్చీలో కూర్చోబెట్టి కొద్దిసేపు పోలీస్ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న అనుభూతిని కల్పించారు.మల్కాజ్‌గిరి పోలీసులు నెరవేర్చి మానవత్వాన్ని చాటుకున్నారు.

## కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కలిసిన ఎంపీ అర్వింద్ ధర్మపురి

నిజామాబాద్ పార్లమెంట్ పరిధి రైల్వే ప్రాజెక్టులపై వినతి



నిజామాబాద్,జులై 28,ప్రజాగళం: నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ అర్వింద్ ధర్మపురి ఈరోజు న్యూఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో రైల్వేలకు సంబంధించిన పలు అభివృద్ధి ప్రాజెక్టులపై సమగ్రంగా చర్చించారు. పెండింగ్‌లో ఉన్న రైల్వే ప్రాజెక్టులకు త్వరితగతిన పరిపాలనా, ఆర్థిక అనుమతులు మంజూరు చేయాలని, ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన ప్రాజెక్టుల పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా నవీపేట రైల్వే క్రాసింగ్ వద్ద రోడ్డు ఓవర్ బ్రిడ్జి (=ాదీ) మంజూరు చేయాలని, అలాగే డిచ్‌పల్లి రైల్వే క్రాసింగ్ వద్ద రోడ్డు అండర్ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని కేంద్ర మంత్రిని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఈ రెండు ప్రాజెక్టులు పూర్తయితే స్థానిక ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు గణనీయంగా తగ్గడంతో పాటు, రైల్వే క్రాసింగ్‌ల వద్ద ప్రమాదాలు నివారించబడి ప్రయాణ భద్రత మరింత మెరుగుపడుతుందని ఎంపీ వివరించారు. దీనిపై కేంద్ర రైల్వే శాఖ మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందిస్తూ, ప్రతిపాదనలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకునేలా అధికారులను ఆదేశిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా, ఇటీవల ఇందల్వాయి మరియు జానకంపేట వద్ద నూతన రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు మంజూరు చేసినందుకు కేంద్ర రైల్వే మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ గారికి ఎంపీ అర్వింద్ ధర్మపురి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో రైల్వే మౌలిక వసతుల అభివృద్ధి, ప్రయాణికుల భద్రత మరియు రవాణా సౌకర్యాల మెరుగుదల కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు తాను నిరంతరం కృషి చేస్తానని ఎంపీ అర్వింద్ ధర్మపురి తెలిపారు.

## ఇందూరు కార్పొరేషన్ అభివృద్ధిపై దృష్టి పెట్టండి.

### సీడీఎంఏ శ్రీదేవిని కలిసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్.



నిజామాబాద్,జులై 28,ప్రజాగళం: ఇందూరు: నిజామాబాద్ కార్పొరేషన్ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా కోరారు. సీడీఎంఏ శ్రీదేవిని హైదరాబాద్ లోని కార్యాలయంలో కలిసి పలు అంశాలపై మాట్లాడారు. ప్రధానంగా అర్బన్ ఛాలెంజ్ ఫండ్ పై దృష్టి పెట్టాలని తెలిపారు. ఇందూరు అభివృద్ధి కొరకు నిధులను విడుదల చేయాలని కోరారు. అలాగే కార్పొరేషన్ కు రావాల్సిన జనరల్ ఫండ్, ఇతర పనులను మంజూరు చేయాలన్నారు.

## క్షయ రహిత భారత్ మన అందరి లక్ష్యం




నిజామాబాద్,జులై 28, ప్రజాగళం:ఈ రోజు నిర్వహించిన టీబీఎంబీఏ 2.0 మెగా ఉచిత ఆరోగ్య శిబిరాన్ని డీఎంహెచ్ఓ డా. రాజశ్రీ మరియు డీటీసీఓ డా. దేవి నాగేశ్వరి సందర్శించారు. 28వ వార్డు కార్పొరేటర్ శ్రీ మహేందర్ నిక్షయ్ మిత్రగా సేవలందిస్తున్న నేపథ్యంలో, క్షయవ్యాధి రోగులకు అందిస్తున్న విలువైన సహకారానికి గుర్తింపుగా డీఎంహెచ్ఓ , డీటీసీఓ మరియు ఎస్ఆర్ నగర్ యూపీహెచ్‌సీ సిబ్బంది కలిసి కార్పొరేటర్ ఘనంగా సత్కరించారు. అదేవిధంగా, ఛాతీ ఎక్స్-రే, ఇతర ఉచిత వైద్య పరీక్షలు వంటి అవసరమైన ఆరోగ్య సేవలను ప్రజలకు వారి వార్డులోనే అందుబాటులోకి తీసుకువచ్చి ప్రజారోగ్య పరిరక్షణకు విశేషంగా కృషి చేసినందుకు కృతజ్ఞతా సూచకంగా 28వ వార్డు కార్పొరేటర్ మల్కాయి మహేందర్ నిక్షయ్ మిత్ర గా 4 ఫుడ్ కిట్స్ ఎదీ రోగులకి అందచేశారు ..ఈ క్షయ నియంత్రణ సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌తో బాధపడుతున్న సీనియర్ జర్నలిస్టును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఎండల.



బాన్సువాడ, జులై 28, ప్రజా గళం. కిడ్నీ సంబంధిత వ్యాధితో పాటు మూత్రాశయ క్యాన్స ర్‌తో చికిత్స పొందుతున్న బాన్సువాడకు చెందిన సీనియర్ జర్నలిస్టు యండ మూరి వరప్రసాదరావును నిజామాబాద్ మాజీ ఎమ్మె ల్యే ఎండల లక్ష్మీనారాయ ణ మంగళవారం పరామర్శించారు. స్థానిక బీజేపీ నాయకులతో కలిసి వర ప్రసాదరావు నివాసానికి వెళ్లిన ఆయన ఆరోగ్య పరి స్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు.ఈ సంద ర్భంగా వరప్రసాదరావుతో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే, వ్యాధి గురించి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. గత మూడు నెలలుగా ఆస్ప త్రుల చుట్టూ తిరుగుతు న్నానని, రెండు నెలల క్రితం యశోద ఆసుపత్రిలో మూత్రాశయంలో ఉ న్న ట్యూమర్‌ను శస్త్రచికిత్స ద్వారా తొలగించారని వరప్రసాదరావు వివరించారు. చికిత్స కోసం ఇప్పటికే లక్షల రూపాయలు ఖర్చయ్యాయని, ఇంకా క్యాన్సర్‌కు సంబంధించిన చికిత్స ప్రారంభం కాలేదని, మరో రెండు మూడు రోజు ల్లో వైద్యులు చికిత్స ప్రారం భిస్తామనితెలిపారనిచెప్పారు. ఎండల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, వ్యాధిని ధైర్యంగా ఎదుర్కోవాలని, ఆత్మవిశ్వాసంతో చికిత్స కొనసాగించాలని సూచించారు. అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిం చారు. పరామర్శ కార్యక్ర మంలో స్థానిక బీజేపీ నాయకులు కోణాల గంగారెడ్డి, తృప్తి శివప్రసాద్ , మోహన్ రెడ్డి, రాజిరెడ్డి, నాగరాజు, సాయిలు, సంతోష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 166 ఫిర్యాదులు.



నిజామాబాద్, జులై 27 ( ప్రజాగళం ) ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 166 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ భుజంగరావు తో పాటు ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి.

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్.

నిజామాబాద్ సిటీ జులై 27 (ప్రజా గళం ) నగరంలోని పలు రోడ్లు, వంతెనల అభివృద్ధి పనులకు సంబంధించి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ కోరారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని సోమవారం హైదరాబాద్ లోని సచివాలయంలో కలిసి ప్రతిపాదనలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగరంలోని దేవీ రోడ్డు, రైల్వే స్టేషన్, నాందేవాడ వంతెన ( ఆర్ వో బీ) పొడిగింపు ( అదనపు పనులు) చేయాలని కోరడం జరిగిందన్నారు. ప్రధానంగా ఈ రైల్వే లైను దాటడానికి విజయ థియేటర్, నాందేవ్ వాడ వంతెన వద్ద కేవలం రెండు మార్గాలు మాత్రమే ఉన్నాయ ని ఈ నేపథ్యంలో సోనీ ఫంక్షన్ హాల్ సమీపంలో ఎల్లమ్మ గుట్ట వద్ద మరొక రైల్వే రన్వే ఏర్పాటు చేయడం అత్యంత ఆవశ్యకమన్నారు. ఇందుకోసం రూ.170 కోట్లు మంజూరుకావాలన్నారు. అలాగే నిజామాబాదులోని రేడియో స్టేషన్ నుంచి ముదక్పల్లి పాత జిపి ఆఫీస్ వరకు రూ.30 కోట్లతో ఆర్ అండ్ బీ రోడ్డు కోసం ప్రతిపాదించడం జరిగింది. అలాగే వర్ని జంక్షన్ నుంచి నిజామాబాద్, డిచ్పల్లి, ఇందల్వాయి, భీమ్గల్ మీదుగా కమ్మర్పల్లి వరకు 107 కిలోమీటర్ల పొడవుతో కొత్త జాతీయ రహదారి ప్రతిపాదనను అందజేశారు.

## బాధిత కుటుంబాలకు TPCC అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఓదార్పు

### : బాధిత కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడించిన DCC అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ



నిజామాబాద్,జులై 28,ప్రజాగళం: నిజామాబాద్ డిసిసి కార్పొరేషన్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ నిన్న శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ ప్రమాదంలో దురదృష్టవశాత్తు మరణించిన షేక్ ఖలీమ్, అజీమ్, నజువత్ ల కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి నివాసాలకు వెళ్ళి బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి, తమ గాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ప్రమాద వివరాలను ప్రాజజ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఫోన్ ద్వారా తెలియజేశారు. అనంతరం మహేష్ కుమార్ గౌడ్ ఫోన్లో బాధిత కుటుంబ సభ్యులతో నేరుగా మాట్లాడి ధైర్యం చెప్పారు. “కాంగ్రెస్ పార్టీ మరియు ప్రభుత్వం మీకు అన్ని విధాలా అండగా ఉంటుంది, కుటుంబాలకు తగిన న్యాయం జరిగేలా చూస్తాం” అని ఆయన హామీ ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రీతం, ముస్తఫా, వహీద్, హర్షద్, గోవర్ధన్, షమీ, అయుబ్, షోయబ్, జఫర్, షకీల్, అఫ్ఫాన్ తో పాటు పలువురు ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేదలకు వరం - ఎంపీడీఓ గంగుల సంతోష్ కుమార్

భీమ్‌గల్, జూలై 28,ప్రజాగళం: భీంగల్ మండలంలోని వివిధ గ్రామాల్లోని 27 మంది నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. మొదటి దశలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగంగా పూర్తి చేసి ఇంకను 27 మందికి అదనంగా జిల్లా కలెక్టర్ గారి పంపించగా మంజూరు కాగా మంగళవారం లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించాలని ఎంపీడీవో సంతోష్ కుమార్ లబ్ధిదారులను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు జనార్ధన్, ఆయా గ్రామాల సర్పంచులు హౌసింగ్ ఏఈ తేజస్, ఏపీవో నర్సయ్య, ఏపీఎం ప్రమీల, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ప్రిన్స్ తదితరులు పాల్గొన్నారు.

# భీమ్‌గల్ లో "జలసిరి"కార్యక్రమం పై అవగాహన సదస్సు



భీమ్‌గల్, జూలై 28,ప్రజాగళం: భీంగల్ మండల పరిషత్ కార్యాలయంలో "జలసిరి"కార్యక్రమం పైన సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు, మహిళా సంఘ అధ్యక్షులకు, విబిజిఆర్ఏఎంజి సిబ్బందికి అవగాహన కార్యక్రమం కల్పించడం జరిగింది . ఇట్టి కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి శ్రీమతి విజేత గారు మాట్లాడుతూ జలసిరి కార్యక్రమంలో చేపడుతున్న ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, రైతుల భూముల్లో నీటి కుంటలు, ఎండిన బోర్ల వద్ద రీఛార్జ్ గుంతలు పెద్ద ఎత్తున చేపట్టాలని తెలియజేసినారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ సంతోష్ కుమార్ గారు మాట్లాడుతూ నీటి నిల్వ పనులపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రభుత్వం నిర్దేశించిన టార్గెట్లు ఆగస్టు 15వ తారీఖు లోగా పూర్తి చేయాలని ప్రజాప్రతినిధులకు గ్రామస్థాయి అధికారులకు తెలిపినారు. ఎల్నినో ప్రభావంతో భూగర్భ జలాలు తగ్గే అవకాశం ఉంది కావున ముందు జాగ్రత్త చర్యలుగా పెద్ద ఎత్తున ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టాలని తెలిపినారు. సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీ జనార్ధన్ గారు మాట్లాడుతూ నీటి నిల్వ పనులకు గ్రామ సర్పంచులు మరియు పంచాయతీ కార్యదర్శులు పూర్తిగా సహకరించి జిల్లాలో మండలం మొదటి స్థానంలో ఉండాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జీ నరసయ్య. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అమూల్య, ఏపిఎం ప్రమీల, ఇరిగేషన్ ఏ ఈ. ఫారెస్ట్ అధికారులు మరియు మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, గ్రామ సంఘం అధ్యక్షులు వివో ఏ లు. ఐకెపి సీసీలు, వ్యవసాయ శాఖ ఏ ఈ ఓ లు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు

# డోంగ్లీ మండలం మల్లాపూర్ గ్రామం లో సర్వసభ్య సమావేశం



డోంగ్లి, జులై 28 జూలై 28,ప్రజాగళం: డోంగ్లీ మండలం మల్లాపూర్ గ్రామంలోని రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన మండల స్థాయి సమావేశం విజయవంతంగా జరిగింది. ఈ సమావేశానికి డోంగ్లీ మండల ఎంపీడీఓ జగదీష్ అనిల్ ఉమ్మడి మద్నూర్ మండల్ ఎంపీవో ఎంపీడీఓ సత్యనారాయణ రెడ్డి, తహసీల్దార్ రంజిత్ కుమార్, డోంగ్లీ మండలంలోని అన్ని శాఖల ఏ ఇ లు ఏ పి ఎం అధికారులు గ్రామాల సర్పంచులు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం ఎల్ ని ఓ పైన మరియు పరిపాలనా అంశాలపై సమీక్ష నిర్వహించారు. డోంగ్లీ మండల పోరం అధ్యక్షుడు ఏకగ్రీకంగా ఎన్నిక కావడం వల్ల డోంగ్లీ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బాచావార్ లక్ష్మణ్ పటేల్ గారిని అన్ని శాఖల అధికారులు శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధికారులు కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# విద్యార్థి సంఘాల నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి. : దివామపక్ష పార్టీల డిమాండ్.

నిజామాబాద్, జూలై 28,ప్రజాగళం: జిల్లా కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, సీపీఐ జిల్లా సెక్రటేరియట్ ఓమయ్య సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య లు మాట్లాడుతూ నీట్ పరీక్ష లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి రాజీనామా చేయాలని విద్యార్థి సంఘాల దేశవ్యాప్త బంద్ పిలుపులో భాగంగా జిల్లాలోని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు బంద్ నిర్వహించారన్నారు. ఈ సందర్భంగా నగరంలోని రెయాన్స్ హోటల్ మేనేజ్మెంట్ కాలేజీని బంద్ చేస్తున్నక్రమంలో యాజమాన్యానికి విద్యార్థి సంఘాల నాయకులకు స్వల్ప ఘర్షణ జరిగిందన్నారు. ఈ ఘటనపై యాజమాన్యం వ్యవహరించిన తీరుపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు నాలుగవ టౌన్ లో ఫిర్యాదు చేశారన్నారు.

ఈ ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేయకపోగా, యాజమాన్యంతో తప్పుడు ఫిర్యాదు రాయించి, విద్యార్థి సంఘాల నాయకులపై అక్రమ




కేసులు బనాయించారని ఆరోపించారు. దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష ఆందోళనలో పెట్టిన కేసులను ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదన్నారు. కేసులు ఎత్తివేయాలని కేంద్రంపై ఒత్తిడి చేసిన రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా పోలీసులు విద్యార్థి సంఘాల నాయకులపై అక్రమ కేసులు పెట్టడాన్ని ఏమనాలని ప్రశ్నించారు. జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు ఈ అక్రమ కేసులపై స్పందించాలని డిమాండ్ చేశారు. పోలీస్ కమిషనర్ గారు భేషజాలకు పోకుండా, అక్రమ కేసులను ఎత్తివేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై, విద్యారంగంలో ప్రైవేట్ కార్పొరేటు ఫీజుల దోపిడీపై రాజీలేని పోరాటం చేస్తున్న వామపక్ష విద్యార్థి నాయకులపై పోలీసులు కక్షపూరిత వైఖరిని విడనాడాలన్నారు. ఈ అక్రమ కేసులు ఎత్తివేసేలా వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలను ప్రారంభిస్తామని హెచ్చరించారు. సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వేల్పూర్ సప్త భజనలో సప్త స్వరాల్ని పలికించారు

వేల్పూర్, జూలై 28 జూలై 28,ప్రజాగళం: నిజామాబాద్ జిల్లాలో సప్త భజనల కార్యక్రమాల్ని బాల్కొండ నియోజకవర్గం లోని వేల్పూర్ గోవింద గిరి స్వామి దివ్య యోగ ఆశ్రమంలో, నందిపేట పలుగుట్ట శ్రీ కేదారేశ్వర ఆశ్రమంలో నిర్వహిస్తున్నారు. సప్త భజనలో భాగంగా ఏడవ రోజు మంగళవారం చేంగల్ గ్రామానికి చెందిన నాతి కళావతి గంగాధర్ గౌడ్ దంపతులు, వేల్పూర్ కు చెందిన బేల్దారి అమ్మాయి స కుటుంబంతో గురుపాదు కపూజ చేశారు. అనంతరం నందిపేట మండలంలోని తల్వేద, గంగ గడ్డ నడుకుడ, సుంకెట్, ఫత్తేపూర్, చెంగల్, కలిగోట్, బెజ్జోర, మున్నగు గ్రామాలకు చెందిన భజన కళాకారులు"అమ్మ రాజేశ్వరి అమ్మ పరమేశ్వరి రావాలమ్మా మా ఇంటికి, రాజా మనోహర రావేమిరా, ఎంత చక్కని గురుడు మనకే దొరికిండే మనకే దొరికిండే, విఠల విఠల విఠల విట్టల హరి ఓం విట్టల అంటూ అమృతమైన భజన పాటలు పాడారు. సప్త స్వరాలు ఏడైనా రాగాలెన్నో. వాటిని ఆలపించే గలాలన్నీ సప్త భజనల పుణ్యమా అని అలాంటి గలాలన్నీ వేల్పూర్ గోవింద గిరి దివ్య యోగాశ్రమంలో ఒకే చోటికి చేరాయి. అలా శ్రోతలను ఉర్రూతలూగించారు. తమ గల విన్యాసాలతో ప్రేక్షకులను, సమ్మోహితులను చేసి సప్త స్వరాల్ని పలికించారు. ఆర్మూర్ పట్టణంలోని శ్రీరామ కాలనీకి చెందిన శృంగారం సౌజన్య, చెన్న లిఖిత శాస్త్రోక్తంగా లలిత సహస్రనామాల్ని మృదుమ ధురంగా పఠనం చేశారు. తబలా, డోలకి, హార్మోనియం కళాకారులు సాగర్, డోలక్ బాలయ్య, జి. జి నడుకుడ తిరుపతి



గౌడ్, సుంకెట్ భూమన్నలు వాద్య సాధనాలతో విశేషంగా వాయించి కార్యక్రమానికే వన్నె తెచ్చారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక వక్త శ్రీ రాఘవేంద్ర స్వామి మాట్లాడుతూ మోక్షానికి గురవే మూలము అని అన్నారు. సప్త భజనలో కమిటీ సభ్యులు, వేల్పూర్, సీతారాంపల్లి, వెంకటాపూర్, గోవింద్ పేట, చెంగల్, మామిడిపల్లి, ఆర్మూర్ గ్రామాల భజన కళాకారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ధూంధాం కళాకారుల బోనాల జాతర

## – కళాకారుల ఐక్యతను చాటేందుకు రాష్ట్రంలో మొదటి సారి బోనాలు.

నిజామాబాద్, జులై 28 జూలై 28,ప్రజాగళం: తెలంగాణ ధూంధాం నిజామాబాద్ జిల్లా కళాకారుల బోనాల జాతర మంగళవారం ఘనంగా నిర్వహించామని జిల్లా అధ్యక్షులు ఆర్టీసీ శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ ధూంధాం నిజామాబాద్ జిల్లా కళాకారుల వేదిక ఆధ్వర్యంలో బోనాల జాతర కార్యక్రమాన్ని ఐక్యత కోసమే జరిపామన్నారు. మాక్లూర్ మండలంలోని ఓట్యాట్ పల్లి లో ఒడ్డేటవ్వ వద్ద బోనాలు సమర్పించారు. ముందుగా గ్రామంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి కళాకారులు పూల మాల వేశారు. కామన్ నుంచి డప్పు దరువులతో శివ సత్తుల, పోతరాజు నృత్యాలు చేస్తూ అమ్మవారికి బోనాలు సమర్పించారు. అనంతరం వేదిక ఏర్పాటు చేసి కళాకా రులు తెలంగాణ ఉద్యమ పాటలు అలరించాయి.

ఈ సందర్భంగా అధ్యక్షులు ఆర్టీసీ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అష్ట గంగాధర్, కోశాధికారి రాంపూర్ సాయి లు మాట్లాడుతూ జిల్లా కళాకారుల ఐక్యత చాటేందుకు అమ్మ వారికి బోనాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నా మన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమం కోసం కష్టపడిన అర్హులైన అన్ని విభాగాల్లో ఉన్న కళాకారులకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కళాకారులకు ఉద్యోగాలు, ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలన్నారు. అన్ని నియోజకవర్గాలలో జిల్లా ధూంధాం కళాకారుల ఆధ్వర్యంలో త్వరలో కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఉపాధ్యక్షురాలు రేలారే రేలా గంగా మాట్లాడుతూ



కళాకారులకు మంచి జరగాలని అమ్మ ఆశీర్వాదం కోసం బోనం సమర్పించడం జరిగింద న్నారు. రాష్ట్రంలోనే ఇలాంటి కార్యక్రమం మొదటి సారి నిజామాబాద్ లో నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. అన్ని జిల్లాలు మా ఐక్యతను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తెలంగాణ ఉద్యమం కోసం అహర్నిశలు కష్టపడి పని చేసిన కళాకారులకు ఉద్యోగాలు, ఇండ్ల స్థలాలు ఇచ్చి ఆదుకోవాలన్నారు.

తెలంగాణ వచ్చిన కళాకారుల జీవితాలు పూర్తిగా మారలేదని, ఎంతో దుర్భరంగా ఉన్నాయని గుర్తు చేశారు. వెంటనే ప్రభుత్వం కళాకారుల త్యాగాన్ని గుర్తించాలన్నారు. జిల్లా లోని కళాకారులు ఒక కుటుంబంగా ఒకే దగ్గర కలవడం ఉద్యమ సమయాన్ని గుర్తు చేశాయన్నారు. ఉద్యోగాల కోసం కళాకారులు వెయ్యి కండ్లతో ఎదిరి చూస్తున్నారన్నారు. ప్రభుత్వం నుంచి అందించే సహాయం తొందరగా అందించాలని కోరారు. ఈ బోనాల కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గంగా, గోదావరి, సాయి లోవోల, సవిత, రాజేందర్ , సలహాదారులు పస్కా నర్సయ్య, పాశం కుమార్, బొడ్డెన్న యాదవ్, కోకిల నాగరాజు, సహాయ కార్యదర్శి కర్క రమేష్, క్రాంతి కుమార్, గోరకంటి రాజు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ మహేందర్, ప్రశాంత్ రెడ్డి, మహేష్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు చిట్టిబాబు, మాదాసు గోపి, తోగరి నర్సయ్య, చిన్న రాజేందర్, రవి నాయక్, డప్పు సంతోష్, మనోజ,దివ్య, మానస, స్రవంతి, సమత, లత, శ్వేత జిల్లా ఉద్యమ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, and Owned by KOKKU RAVI KUMAR Editor: KOKKU RAVI KUMAR, Praja Galam Telugu Daily, C/O: Lazaras, Flat No: 206, 2nd Floor, Produturi Apartment, Road No: 11, Gangasthan Phase-2, Goopanpally, PO:Nizamabad Rs, DIST: Nizamabad, Telanagana-503003. Printed at: Swetha Offset printers, H. No: 2-10-91 & 92, Weekly Bazar, Boi gally, Nizamabad, Telanagan-503001 Email: info.krknews.ravi@gmail.com